# ఏపీఐఐసీ - పారిశ్రామిక భాగస్వామ్య మాసం ప్రారంభం

## అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు ప్రత్యేక కార్యక్రమాలు

విజయనగరం,
ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "ఏపీఐఐసీ - పారిశ్రామిక భాగస్వామ్య డ్రైవ్" పేరుతో నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు కొనసాగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డిజెడ్ఎం కె.జయచంద్ర, జేఈ వి.రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

**స్పెషల్ డ్రైవ్లో...**

ఈ డ్రైవ్ లో భాగంగా ఏపీఐఐసీ అధికారులు వివిధ అంశాలపై వారాల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

అక్టోబర్ 15 నుండి 21 వరకు %-% పరిశ్రమల ప్రాంగణాల్లో పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడతారు.

అక్టోబర్ 22 నుండి 28 వరకు %-% పచ్చదనాన్ని పెంచే కార్యక్రమాలను నిర్వహిస్తారు.

అక్టోబర్ 29 నుండి నవంబర్ 5 వరకు %-% ప్రస్తుత పరిశ్రమలతో భాగస్వామ్యం, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర కార్యక్రమాలు చేపడతారు.

నవంబర్ 6 నుండి 15 వరకు %-% పరిశ్రమల మౌలిక వసతుల ఆధునీకరణ, సుస్థిరత చర్యలను అమలు చేస్తారు.

ఈ కార్యక్రమాల ద్వారా పరిశ్రమల మధ్య సమన్వయం పెంపొందించడం, పారిశ్రామిక పార్కుల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పడం, పచ్చదనాన్ని ప్రోత్సహించడం, అలాగే పెట్టుబడుల ఆకర్షణకు అనుకూల వాతావరణం సృష్టించడం ఏపీఐఐసీ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.




# నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
దీపావళి పండుగకు బాణాసంచా విక్రయించే వ్యాపారాలు నిబంధనలు పాటించాలని. లేదంటే లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేస్తామని బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యారెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం సాయంత్రం బొబ్బిలి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో గల బాణాసంచా వ్యాపారులతో ఆమె సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భవ్యారెడ్డి మాట్లాడుతూ దుకాణదారు లు తయారీదారులు నిబంధనలు ఉల్లం ఘిస్తే లైసెన్సులను రద్దు చేయాలని జిల్లా





కలెక్టర్లకు సిఫారసు చేస్తామన్నా రు. నివాస ప్రాంతాలకు దూరంగా బాణ సంచాను ఉంచాలని సూచించారు. బాణసంచా గోదాములు, మిక్సింగ్ షెడ్లు, స్టోరేజీ యూనిట్లలో శిక్షణ పొందిన కార్మికులను నలుగురిని మాత్రమే నియమించాలని, వారికి బీమా చేయించాలని తెలిపారు. తాత్కాలిక లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే బాణసంచా నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బొబ్బిలి పట్టణ సిఐ కటకం సతీష్ కుమార్, రూరల్ సీఐ కె నారాయణ రావు, గజపతినగరం సీఐ వెంకటరమ ణ, సబ్ డివిజన్ పరిధిలో గల ఎస్ఐ లు, వ్యాపారులు పాల్గొన్నారు...

# అప్రమత్తంగా ఉండండి -అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

## ప్రధాని మోదీ సభకు

**-ప్రజా రవాణా పై ఉమ్మడి కర్నూలు జిల్లా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష**

**-కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం పని తీరును పరిశీలించిన మంత్రి**

**-ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని**

**-అధికారులకు ఆదేశం నియోజక వర్గాల వారీగా బస్సులను కేటాయించిన పార్కింగ్**

**-ప్రదేశాలకు పంపాలని సూచించిన మంత్రి**

**-ఎటువంటి పొరపాట్లు జరక్కుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన మంత్రి**



కర్నూలుఎల్లో సింగం
కర్నూలులో ప్రధాని మోదీ సభకు పక్కాగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 4 లక్షలమంది ప్రజలు ఈ సభకు తరలి వస్తారన్న అంచనాల నేపథ్యంలో ట్రాన్స్ పోర్టేషన్ పై కీలక చర్చలు నిర్వహిస్తున్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ట్రాన్స్ పోర్టేషన్ పై అధికారులు సమీక్ష నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో బుధవారం రాత్రి సమీక్ష జరిగింది. వాహనాల మొబిలైజేషన్, పార్కింగ్ ప్లేస్ లు, ట్రాఫిక్ క్లియరెన్స్ లకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, పకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, ట్రాన్స్ పోర్టేషన్ కోఆర్డినేటర్ మల్లికార్జున్ IAS, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ ఆఫీసర్లు, జడ్పీ సీఈఓ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. ప్రజా రవాణా విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. సభా వేదిక వద్ద పార్కింగ్ విషయంలో ఇబ్బందులు లేకుండా ముందుగానే వివిధ జిల్లాల నాయకులకు కీలక సూచనలు చేశారు.
వారికి కేటాయించిన పార్కింగ్ ప్లేస్ ల వద్దకే వాహనాలు తీసుకెళ్లేలా అవగాహన కల్పించారు.
ట్రాఫిక్ జామ్ లు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వారికి ఆదేశాలు జారీ చేస్తారు. వాహనాలలో వచ్చేవారు విధిగా రూట్ మ్యాప్ ఫాలో కావాలని ఆదేశించారు. పోలీస్ డిపార్ట్ మెంట్, రవాణా శాఖ అధికారులు, సిబ్బందితో కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయం చేసుకోవాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

# మాదక ద్రవ్యాలతో జీవితాలు చిత్తు...

## బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యారెడ్డి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మాదక ద్రవ్యాలతో జీవితాలు చిత్తు అవుతాయని బొబ్బిలి డీఎస్పీ జి భవ్యా రెడ్డి అన్నారు. బొబ్బిలి పట్టణంలో గల గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మాదకద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలు పై అవగాహన కల్పిం చారు
ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మాదక దవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థులు క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రమ శిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠ శాల ప్రిన్సిపల్ రఘునాథ్, పాఠశాల సి బ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

# కల్తీ మద్యం విషప్రచారంతో జగన్ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు : కిడారి శ్రావణ్ కుమార్

**రంపచోడవరం అక్టోబర్ 15(ఎల్లో సింగం ప్రతినిధి):**
కల్తీ మద్యం ఘటనలపై జగన్ చేస్తున్న విషప్రచారం తన స్వప్రయోజనాలు, కుత్సిత రాజకీయాల్లో భాగమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గారు తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రైతు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యలపై ఒక్కసారైనా స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. 2022లో జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మరణాలపై కూడా జగన్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అసెంబ్లీలో ఆ మరణాలను సహజ మరణాలుగా చూపించి ప్రజలను మోసం చేశాడని ఆయన అన్నారు. తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు హాని చేసే ఏ ఘటన జరిగినా, ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని ఆయన అన్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీ మద్యం ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుందని, 14 మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించి 10 మందిని అరెస్ట్ చేసిందని తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలపై ప్రభుత్వం స్వయంగా దర్యాప్తు ఆదేశించి, వారి పేర్లు బయటకు రావగానే పార్టీ వారిని సస్పెండ్ చేసిందని ఆయన గుర్తుచేశారు. జగన్ తన అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలకుండా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించడం విచారకరమని ఆయన మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను బలి



తీసుకున్న జగన్ పాలనను చరిత్ర ఎప్పటికీ క్షమించదని ఆయన అన్నారు.

# గుట్టుగా వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం..

## మీడియా, ప్రజలకు సమాచారం లేకుండా రహస్యంగా నిర్వహణ..

### అధికారుల గుట్టు చప్పుడు లేని తీరుపై ప్రజల్లో ఆగ్రహం..

**దేవీపట్నం అక్టోబర్ 15( ఎల్లో సింగం ప్రతినిధి):**
మండలంలోని ఇందుకూరుపేట గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మండల అధికారులు రహస్యంగా, ఎవరికి తెలియకుండా నిర్వహించడం స్థానిక ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ప్రతి నెలా సర్వసభ్య సమావేశం ముందుగానే ప్రకటించి, ప్రజాప్రతినిధులు,మీడియా ప్రతినిధులు పాల్గొనేలా సమాచారాన్ని అందించటం సర్వసాధారణం. అయితే ఈసారి మాత్రం గుట్టు చప్పుడు కాకుండా సమావేశం నిర్వహించడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటన్నదానిపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది గ్రామస్తులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో పారదర్శకత తప్పనిసరి. కానీ అధికారులు ప్రజల ముందే దాచిపెట్టే విధంగా సమావేశాలు జరపడం అనేది ప్రజా హక్కుల అవమానం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక మీడియా వర్గాలు కూడా సమాచారం ఇవ్వకుండా రహస్యంగా కార్యక్రమాలు నిర్వహించడం ప్రజలకు సమాధానం చెప్పలేని అధికార తీరుకు నిదర్శనం అని మండిపడ్డారు.స్థానిక ప్రజలు ఈ ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, రహస్యంగా సమావేశం నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# దేవీపట్నం విచ్చేసిన నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ లోత లక్ష్మణరావు

**దేవీపట్నం అక్టోబర్ 15( ఎల్లో సింగం ప్రతినిధి):**
రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ లోత లక్ష్మణరావు పర్యటించడం జరిగినది ముందుగా ఇందుకూరుపేట గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయమునకు విచ్చేయగా టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఇతర టిడిపి సీనియర్ నాయకులు సాదరంగా ఆహ్వానించడం జరిగినది కార్యాలయంలో పూల బొకేలతో ఘనంగా సన్మానించడం జరిగినది అనంతరం మండలంలో జరుగుతున్న కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల కోసం చర్చించడం జరిగినది అదేవిధంగా దేవారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తుర్రం వెంకన్న దొర స్వర్గస్తులయ్యారని తెలిసి వారి భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది టిడిపి సీనియర్ నాయకులు టిడిపి పార్టీకి తీరని లోటు టిడిపి పార్టీకి తీరని లోటు అనిఅని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు చివరగా ఇందుకూరుపేట గ్రామంలో వెలుగు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మండల అధికారులను ప్రజా ప్రతినిధులను



కలవడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర, ఇం దూకూరుపేట సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, రంపచోడవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల నాని, మాజీ మండలాధ్యక్షులు తైలం గంగాధర్ రావు, పల్లపాటి నాగేశ్వరరావు, కారం పోసమ్మ,కోసు శాంతకుమారి, ఈ రెడ్డి ఈ రెటి రాంబాబు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ విప్ వారి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రధాని నరేంద్ర మోడీ సభకు బస్సును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్**
ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో రేపు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో కర్నూలులో జరగనున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రధాని నరేంద్ర మోడీ సభకు నందిగామ మెప్మా వారి ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ కర్నూలు బయలు దేరనున్న నేపథ్యంలో బస్సులు ప్రారంభించిన నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి .కార్యక్రమంలో నందిగామ ఎమ్మార్వో సురేష్ బాబు , కమిషనర్ జి. లోవరాజు పట్టణ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ , మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ మహిళలు పాల్గొన్నారు.




# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**సీతంపేట అక్టోబర్ 15(ఎల్లోసింగం)**
గిరిజన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనిప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి ఎస్వి గణేష్ అన్నారు. బుధవారం సీతంపేటఐటిడిఎ పరిధిలో ఉన్న 20 మండలాలు హార్టికల్చర్ అండ్ అగ్రికల్చర్ శాఖలవెలుగు ఎస్ఎస్సి గ్రూప్ సభ్యులు ఎన్ జిఒలు సంబంధించి మీద, డిఎ జుగ,ఆర్టికల్ 275 (1) ఎసి సిఎ, టిఎస్ఎస్ పథకాల యాక్షన్ ప్లాన్పై అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా గిరిజన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగాతీర్చి దిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు గ్రామాలలో అవసరమయ్యేపథకాలు కోసం ప్రణాళికల రూపొందించామన్నారు. దీనిలో భాగంగాపుట్టగొడుగుల పెంపకం, పసుపు పంట కోత అనంతరం, పసుపు ఉడకబెట్టియంత్రాలు సోలార్ డ్రైవర్స్, పసుపు పాలిష్ యంత్రాలు, పసుపు సమగ్రనిర్వహణ పథకం, ఫారం పాండ్స్, తేనెటీగల పెంపకం వ్యవసాయంయాంత్రీకరణ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగుడిపిఎం రమణ, ఎపిఎం కమలకుమారి, వెలుగు అసోసియేషన్ సంజీవరావు,ఆర్ట్స్ ఎన్ఆఒ సందీప్, విద్య ఫౌండేషన్ హిరమండలం రమేష్ బాబు,సిడబ్ల్యూఎస్ కె రామలక్ష్మి, బ్రెడ్స్ ఫౌండేషన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వెదురు మొక్కలు పంపిణీ



**సీతంపేట అక్టోబర్ 15(ఎల్లోసింగం)**
సీతంపేట మండలంలో గిరిజన రైతులకువెదురు మొక్కలను పంపిణీ చేయడంజరిగిందని ఏపిఎం కమల కుమారిబుధవారం తెలిపారు. ఒక్కొక్క రైతుకి 60మొక్కలు చొప్పున 256 మంది రైతులనుగుర్తించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో భామిని ఏపీఎం చక్రపాణితదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్ కి ఏపీవోఅదనపు బాధ్యతలు

**సీతంపేట అక్టోబర్ 15(ఎల్లోసింగం)**
ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారివెంకట గణేష్ కు ఏపీఓఅదనపుబాధ్యతలును ఐటిడిఏ పిఓ అప్పగించారు.ఇంతవరకు ఏపీవోగా పని చేసిన చినబాబుకొద్దిరోజులు సెలవుపై వెళ్లడంతో ఆబాధ్యతలను బుధవారం నుంచి ఏపీఓవిధులు పీహెచ్ నిర్వహించనున్నారు పిఓఒక ప్రకటనలో తెలిపారు.

# మద్దిన వెంకటస్వామి నాయుడు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన కస్తూరి విశ్వనాధ నాయుడు



**చిట్వేల్, అక్టోబర్ 15 ఎల్లో సింగం ప్రతినిధి**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలోని చియ్యవరం కమ్మపల్లి గ్రామ వాసి, %=ఔా ఐ.జు% మద్దిన మహేశ్వర నాయుడు తండ్రి మద్దిన వెంకటస్వామి నాయుడు అకస్మాత్తుగా స్వర్గస్తులయ్యారు.ఈ సందర్భంగా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కస్తూరి విశ్వనాధ నాయుడు బుధవారంవారి స్వగృహంలో మద్దిన వెంకటస్వామి నాయుడు భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , కే.బుడుగుంటపల్లి గ్రామ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, సర్పంచ్ హరి, చాకిరేవుకోన నీటి సంఘం అధ్యక్షులు మద్దిన సుబ్బరాఘవులు నాయుడు, సుబ్రహ్మణ్యం రాజు, బూత్ ఇంచార్జ్ ఏదోటి సత్యనారాయణ, ఏదోటి జ్యోతిరామ్, కస్తూరి శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in